

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ గోదావరి జిల్లా

బుధవారం,15 అక్టోబర్ 2025

8 పేజీలు


# భూసేకరణకు భూములు అందించిన వారికి పరిహారం

**- ఆర్ అండ్ ఆర్, ఎన్‌హెచ్ రహదారుల భూసేకరణలపై కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్**



**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లాలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వంచేపట్టిన భూసేకరణ ద్వారా భూములు అందించిన వారికి నిర్దేశించిన సమయం లోగా పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లాకలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి మంగళవారం పోలవరం ప్రాజెక్టు ఆర్అండ్ఆర్ పునరావాస కార్యక్రమాలు,జాతీయరహదారుల నిర్మాణానికి,సెల్ ఫోన్‌నెట్వర్క్ టవర్ల ఏర్పాటు నిమిత్తం భూసేకరణపై అధికారులతో జూమ్‌కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏలూరు, తూర్పుగోదావరి,మన్యం జిల్లాలలోని పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజిలో భాగంగా భూమికి భూమి, ఆర్అండ్ఆర్ కాలనీలునిర్మాణాలు,తదితర పనులకు గాను ఏలూరు జిల్లాలో 4434ఎకరాల భూమి అవసరం కాగా ఇప్పటికే బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి మండలాలలో గుర్తించిన భూములకు సంబంధించి ఇంకా సేకరణ చేయాలవసిన భూములకు సంబంధించి భూసేకరణ ప్రకటనలు వెంటనే జారీ చేయాలన్నారు. జాతీయ రహదారులకు సంబంధించి ఎన్ .హెచ్.165,గ్రీన్ ఫీల్డ్ హైవే,జీలుగుమిల్లి-పట్టిసీమ,పెడన-లక్ష్మీపురం216-హెచ్ రహదారి, పట్టిసీమ-గూటాల రహదారుల భూసేకరణపై జిల్లాలోజాతీయరహదారుల నిర్మాణానికి సంబందించి కోర్టులలో ఉన్న కేసులు త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. అమరావతి ఔటర్‌రింగ్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి ఏలూరు జిల్లాలో చేపట్టే భూసేకరణకు సంబంధిత శాఖల అధికారులు జాయింట్ ఇన్స్పెక్షన్ టీమ్స్ పరిశీలించి నివేదిక సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. భూసేకరణ కోసం భూమిని గుర్తించిన తర్వాత ఆయా గ్రామాలలో గ్రామసభలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారుజిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు,నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఏలూరు, జంగారెడ్డిగూడెం ఆర్డీవోలు యం.అచ్యుత అంబరీష్, రమణ, స్పెషల్ కలెక్టరు యస్.సరళ వందనం ,అల్లూరి సీతారామరాజు, కలెక్టరేట్ భూసేకరణ విభాగఅధికారిపోతురాజు,జిల్లా భూసేకరణ అధికారులు, జాతీయ రహదారుల ప్రాజెక్ట్ డైరెక్టర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు,తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు ,తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టి బెనిఫిట్ బజార్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**- ప్రదర్శనను తిలకించిన రాజ్యసభ సభ్యులు 'పాకా ', జిల్లా కలెక్టర్, జేసి**






**భీమవరం,మేజర్‌న్యూస్:** అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూరుస్తున్న జీఎస్టీ ఫలాల ప్రచారాన్ని జన బహుళ్యంలోనికి విస్తృతంగా తీసుకెళ్లాలని రాజ్యసభ సభ్యులు పాక వెంకట సత్యనారాయణ అన్నారు జువ్వలపాలెంరోడ్డులోని కాస్మోపాలిటన్ క్లబ్ నందు ఏర్పాటుచేసిన భీమవరం సూపర్ జీఎస్టి బెనిఫిట్ బజార్‌ను రాజ్యసభ సభ్యులు పాక వెంకట సత్య నారాయణ,జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి మంగళ వారం సందర్శించారు.ఈసందర్భంగా ఏర్పాటుచేసిన అన్నిషాపులలోప్రదర్శించిన వస్తువుల ను పరిశీలించి జీఎస్టీ తగ్గింపుపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇదే ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధరకాల మోటర్ బైక్‌ల ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. రాజ్యసభ సభ్యులు వెంకటసత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిఎస్టి ప్రయోజనాలను అనేక విధాలుగా కలుగ చేయడం జరిగిందన్నారు. బెనిఫిట్ బజార్‌నందు ప్రదర్శన,అమ్మకం ఐదు రోజులపాటు కొనసాగుతాయని, నచ్చిన వస్తువులను కొనుగోలు చేసేఅవకాశం కూడా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.వ్యవసాయ యంత్ర పరికరాలపై పెద్ద మొత్తంలో జిఎస్టి తగ్గిందని, దీనిపై అవగాహన కలిగించడానికి రైతులను జిఎస్టి బజార్ తీసుకువచ్చి అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిఎస్టి తగ్గింపుతో వచ్చిన ఆర్థిక లాభంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు.అన్ని రంగాల్లో జీఎస్టీస్లాబ్‌లను పెద్ద మొత్తంలో తగ్గించడం జరిగిందని, ఈ విషయం ప్రజల్లోనికి తీసుకెళ్లడానికి గ్రామ గ్రామాన ఇంటింటా ప్రచారాన్ని చేయడం

- తరువాయి 2లో..

# నకిలీ మద్యం దందాను అరికట్టాలి సిబిఐకి అప్పగించాలి

**: మాజీ మంత్రి శ్రీ రంగనాథరాజు డిమాండ్**




**ఆచంట,మేజర్‌న్యూస్:** నకిలీ మద్యం దందాను అరికట్టాలని సిబిఐ దర్యాప్తు జరగాలని మాజీ మంత్రి చెరుకువాడ శ్రీ రంగనాథరాజు డిమాండ్ చేశారు.రాష్ట్రంలో నకిలీ మద్యం దందాను అరికట్టాలని వైసిపి పార్టీనాయకులతో కలిసి ఎమ్మార్వోకి వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలో నకిలీ మద్యం తయారీ,సరఫరా ప్రజల ప్రాణాలను ప్రమాదంలోకి నెడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.గత కొన్ని నెలలుగా విజయవాడ,ఏలూరు, పరవాడ తదితర ప్రాంతాలలోనూ నకిలీ మద్యం తయారీ వెలుగులోకి వచ్చిందని తెలిపారు. టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి

- తరువాయి 2లో..

# గూగుల్‌తో ఒప్పందంపై ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హర్షం

- మొన్న క్వాంటం వ్యాలీ, నేడు గూగుల్ ఏఐ డేటా సెంటర్
- ఫలిస్తున్న సీఎం చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేష్ కష్టం

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన గూగుల్ సంస్థ విశాఖపట్నంలో హైపర్ స్కేల్ డేటా సెంటర్ ను ఏర్పాటు చేయడం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో ఒకగేమ్‌చేంజర్‌గా మారనుందన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.మంగళవారం నాడు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం గూగుల్ సంస్థ మధ్య జరిగిన చారిత్రక ఒప్పందంపై హర్షం వ్యక్తం చేస్తూ ఏలూరు ఎంపీ ఒక ప్రకటన విడుదల చేశారు.ఈఒప్పందంతో రాష్ట్ర ఐటీ పరిశ్రమ రూపు రేఖలు మారనున్నాయని , ఉమ్మడి రాష్ట్రంలో అనేక ఐటీ సంస్థలను, పరిశ్రమలను తీసుకువచ్చి హైదరాబాద్ ను చంద్రబాబు నాయుడు ఏ విధంగా అభివృద్ధి చేశారో గతంలో చూశామని,ఇప్పుడు చంద్రబాబు నాయుడు తోపాటు నారా లోకేష్ ప్రత్యేక దృష్టికి సారించడంతో అనేక సంస్థలు రాష్ట్రానికి క్యూ కడుతున్నాయన్నారు. వీరిద్దరి చొరవతో గత16 నెలల్లోనే రాష్ట్రానికి 11లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు రావడం జరిగిందని,ఇప్పుడుగూగుల్ డేటాకంపెనీలో రాకతో ఆంధ్రప్రదేశ్ యువతకుప్రపంచస్థాయి ఉద్యోగ, నైపుణ్య అవకాశాలు లభించబోతున్నాయన్నారు. ఈప్రాజెక్టు ద్వారా గూగుల్ సంస్థ రానున్న ఐదు ఏళ్లలో సుమారు 15బిలియన్‌డాలర్ పెట్టుబడివిశాఖలో పెట్టనుందన్నారు.



# పోగొట్టుకున్న వస్తువులను తిరిగి మహిళకు అందజేసిన ఎస్ఐ చంద్రశేఖర్

**కొయ్యలగూడెంరూరల్,మేజర్‌న్యూస్ :** ఇటీవల కొయ్యలగూడెం గ్రామానికి చెందిన ముప్పా శ్రీలక్ష్మి అనే మహిళ జంగారెడ్డిగూడెం వెళుచుండగా ప్రయాణంలో తన బంగారు వస్తువులు ఒక గొలుసు 2బంగారు గాజులు పడిపోవడంతో, ఆందోళనకు గురయింది. ఆమె స్థానిక కొయ్యలగూడెం పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా ఎస్సై చంద్రశేఖర్, ఆధునిక పరిజ్ఞానంతో సీసీ కెమెరా ఫుటేజ్ ఆధారంగా గుర్తించి పోగొట్టుకున్న వస్తువులను ఆమెకు మంగళవారం స్టేషన్ నందు అందజేశారు. పోయిన వస్తువులను మరలతిరిగి తనకు అందజేయడంతో ఎస్ఐ చంద్రశేఖర్ కు,సిబ్బందికి శ్రీలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు.





# నవంబర్ 3 నుండి మున్సిపల్ వర్కర్స్ సమ్మె



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో నగరపాలక సంస్థలలో పురపాలక సంఘాలలో నగర పంచాయతీలలో పనిచేస్తున్న ఉద్యోగ సిబ్బంది సమస్యల పరిష్కారానికి నవంబర్ 3నుండి ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సమ్మె చేయనున్నట్లు ఏఐటియుసి అనుబంధ దిజోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే, యూనియన్ ప్రధాన కార్యదర్శి ఏఅప్పలరాజు తెలిపారు. నవంబర్ మూడో తేదీ నుండి జరిగే సమ్మె నోటీసును మంగళవారం కార్పొరేషన్ కమిషనర్ కు అందజేయడం జరిగింది. 11వ పిఆర్సి బకాయిలను వెంటనే చెల్లించాలని, బకాయిపడిన డీఏలను తక్షణం చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న సరెండర్ లీవ్ పేమెంట్స్ లో చెల్లించాలని, కొత్త పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, సీనియర్స్ అందరికీ ప్రమోషన్ లు ఇవ్వాలని, ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్, ఎన్ ఎమ్ఆర్ లను రెగ్యులర్ చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ సిబ్బందికి నెలకి 26 వేల రూపాయలు కనీస వేతనం ఇవ్వాలని కోరారు. అలాగే రిటైర్మెంట్ బెనిఫిట్స్ , పెన్షన్ ఇవ్వాలని, ఎన్ ఎమ్ ఆర్ లకు హెచ్ఆర్ఏ డీఎతో కలిపి ప్రతి నెల ఒకటో తేదీనే జీతాలు చెల్లించాలని, పీహెచ్ డ్రైవర్లగాను, ఫిట్టర్లు గాను,ట్యాప్ ఇన్స్పెక్టర్లుగాను ప్రమోషన్లు ఇవ్వాలని, ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఎన్ఎమ్ఆర్‌లతో కలుపుకొని ఉద్యోగ కార్మిక సిబ్బందికి బకాయిపడిన మూడు సంవత్సరాల యూనిఫామ్, కుట్టుకూలీ, టవల్స్, చెప్పులు, కొబ్బరి నూనె, సబ్బులు తక్షణమే ఇవ్వాలని కోరుతూ కమిషనర్‌కు సమర్పించిన సమ్మె నోటీసులో డిమాండ్ చేయడం జరిగిందని వారు తెలిపారు. కమీషనర్‌కు సమ్మె నోటీసు ఇచ్చిన వారిలో ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ సహాయ కార్యదర్శి ఎస్ఎంవి సుబ్బారావు కోశాధికారి బి నారాయణరావు ఉన్నారు.

## మహానంది క్షేత్రములో ఎమ్మెల్యే బడేటి చంటి పూజలు





బనగానపల్లి /ఏలూరు,మేజర్‌న్యూస్: కర్నూలు నందు జరగనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీసభ ఏర్పాట్లు నిమిత్తం బనగానపల్లి నియోజకవర్గం నకు పరిశీలకులుగా బడేటి రాధాకృష్ణయ్య ( చంటి) హాజరయ్యారు. ఈ సందర్భంగా మహానంది క్షేత్రాన్ని సందర్శించి ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట కంప్యూటర్ ప్రసాద్, బెల్లపుకొండ కిషోర్ తదితరులు ఉన్నారు.

## మద్యం వినియోగదారులు ఎక్సైజ్ సురక్ష యాప్ డౌన్లోడ్ చేసుకోవాలి

**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లాలోని మద్యం వినియోగదారులు ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ శాఖ మద్యం నాణ్యత కొరకు నూతన యాప్ ను ప్రవేశపెట్టిందని, కనుక జిల్లాలోని మద్యం వినియోగదారులు దీన్ని గమనించి ఎక్సైజ్ సురక్ష యాప్(https: //play.google. com/store/apps/details? idRcom. vishist.aptatsను గూగుల్ ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకుని మద్యం కొనుగోలు చేసే సమయంలో మద్యం నకిలీదా, కాదా అని తెలుసుకో వచ్చున్నారు. మద్యం బాటిల్ ను స్కాన్ చేసి మద్యం నాణ్యతను పరిశీలించి కొనుగోలు చేయవలసిందిగా జిల్లా మధ్య నిషేధ ,అబ్కారీ అధికారి ఎ.అవులయ్య,డిప్యూటీ కమీషనర్ బి.శ్రీలత సూచించారు. ఏదైనా తేడాలు గమనించినట్లయితే 14405" టోల్ ఫ్రీ నెంబర్ లేక 94409 02425 కు కానీ కాల్ చేసి ఫిర్యాదు చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## మద్దిలో విశేష పూజలు



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** మండలంలోని గుర్వాయిగూడెంలో శ్రీమద్ది ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో మంగళవారం స్వామివారికి ప్రీతికరమైన రోజు కావడంతో సుదూర ప్రాంతాల నుంచి అధికసంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. పలు పూజా కార్యక్రమాలు జరిగాయి. శ్రీ స్వామివారి నిత్య అన్నదాన సత్రంలో మధ్యాహ్నం 3గంటల వరకు విచ్చేసిన సుమారు 1843 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ రోజు మధ్యాహ్నం వరకు దేవస్థానంకు వివిధ సేవల రూపేణా రూ. 1,82, 316లు ఆదాయం వచ్చిందని ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వాహణ అధికారిణి ఆర్. వి. చందన తెలిపారు.

## ఘనంగా అనఘా అష్టమి వ్రతం

**అనపర్తి,మేజర్‌న్యూస్ :** మండలంలోని, అనపర్తి గ్రామంలో ఆర్కే ఎగ్ గోడౌన్ సమీపంలోని ఔదంబర దత్తపీఠంలో అనఘా అష్టమి వ్రతం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అట్లే మండలంలోని, మహే ంద్రవాడ గ్రామంలో శివాలయ ప్రాంగణంలో నిర్వహించిన అనఘా ష్టమి వ్రతమునకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, వేద పండితులు నిర్వహించిన కృత కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పూజ అనంతరం భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది.

## జిల్లాలో పర్యాటకం విస్తరించేలా మౌలిక వసతులకు కృషి చేయాలి

**భీమవరం,మేజర్‌న్యూస్ :** కలెక్టరేట్ చాంబర్ నందు మంగళవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి బీచ్ రిసార్ట్స్ కు మౌలిక వసతులు అభివృద్ధిపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో పర్యాటకం విస్తృతంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దీనిలో భాగంగా సముద్ర తీర ప్రాంతాన్ని ఆనుకొని పర్యాటకం అభివృద్ధికి దోహదపడుతున్న రిసార్ట్స్ కు మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. రిసార్ట్స్‌కు త్రీ ఫేజ్ విద్యుత్తు ఏర్పాటును 20 రోజుల లోపుగా పూర్తి చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే వారికి అవసరమైన మంచినీటి సౌకర్యం, తదితర వసతుల ఏర్పాటుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఏపీ ఈపీడీసీఎల్ ఎస్.ఇ పులి ఉషారాణి,నరసాపురం డిఈ మధు కుమార్, జిల్లా టూరిజం అధికారి అప్పారావు,జిల్లా పరిశ్రమల శాఖ



అధికారి యు.మంగపతి రావు,డిపిఓ ఎం రామ్నాథ్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ అధికారి శ్రీనివాస్, మొగల్తూరు తహసిల్దార్ రాజ్ కిషోర్, హరిత సహస్ర బీచ్ రిసార్ట్స్ ప్రతినిధి నాగేంద్ర, పోస్టల్ లైన్ రిసార్ట్స్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ జిఎస్టి బెనిఫిట్ బజార్‌ను సద్వినియోగం చేసుకోవాలి

మొదటిపేజి తరువాయి

జరిగింది అన్నారు. సూపర్‌జీఎస్టీ బెనిఫిట్‌బజారు కాస్మోపాలిటన్ క్లబ్ నందుఅక్టోబర్19 వరకు కొనసాగుతుందన్నారు. అన్నిరకాల వస్తువులనుప్రదర్శించడం జరుగుతుందని,అమ్మకాలు కూడా ఉన్నాయని తెలిపారు. ప్రజలు, అధికారులు, సిబ్బంది వారి కుటుంబ సభ్యులతో బెన్ఫిట్ బజార్ను సందర్శించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ,జీఎస్టీ నోడల్ అధికారి టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత మూడు మూడు వారాలుగా వివిధ కేటగిరిలలో జిఎస్టి తగ్గింపు ప్రచారాన్ని చేపట్టి పూర్తి చేయడం జరిగిందన్నారు. 19న కాస్మోపాలిటన్ క్లబ్‌లోనే దియా ఫెస్టివల్ పేరిట కార్యక్రమాన్ని నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య పన్ను శాఖ డిప్యూటీ కమిషనర్ కెపి శైలజ, డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ టి. సుశీల, భీమవరం ఆర్టీవో కే ప్రవీణ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కే రామచంద్రారెడ్డి, జిల్లా చేనేత జౌళి శాఖ అధికారి అప్పారావు,డిఆర్‌డిఏ పిడి ఎం ఎస్ ఎస్ వేణుగోపాల్, ఎల్ డి ఎం ఏ. నాగేంద్ర ప్రసాద్, తహసిల్దార్ రావి రాంబాబు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు, ట్రేడ్ అసోసియేషన్ సభ్యులు, షాపుల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ మద్యం దందాను అరికట్టాలి

మొదటిపేజి తరువాయి

ఇప్పటి వరకు 421 మంది నకిలీ మద్యం వల్ల ప్రాణాలు కోల్పోయారని వార్తలు చెబుతున్నాయని పేర్కొన్నారు, గత ప్రభుత్వ విధానాలు పారదర్శకంగాఉన్నాయని గుర్తుచేశారు. జగనన్న ప్రభుత్వంలో పారదర్శకంగా లిక్కర్ విధానం అమలైందని తెలిపారు. టిడిపి కూటమి ప్రభుత్వం రాగానే ఈ విధానాలు రద్దు చేసి, ప్రైవేటు వారికి వైన్ షాపులు కేటాయించడం, పర్మినెంట్ రూములకు అనుమతులు ఇవ్వడం, బెల్టు షాపులు మళ్లీ తెరవడం జరిగిందని విమర్శించారు. టిడిపి నాయకుల ప్రమేయం ఉన్నట్లు ఆరోపణప్రస్తుతం వెలుగులోకి వచ్చిన నకిలీమద్యం వ్యవహారంలో అధికార టిడిపి పార్టీ నాయకుల ప్రమేయం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. తంబళ్లపాలెం నియోజకవర్గ టిడిపి అభ్యర్థి దాసిరిపల్లి జయచంద్రారెడ్డి, అతని బావమరిది గిరిధర్ రెడ్డి, కట్టా సురేంద్ర నాయుడు అనుచరుడు జనార్ధన్ రావు ఈ దందాలో భాగమని తెలిపారు. ఈ కల్తీ మద్యం,పర్మిట్ రూములు, బెల్టు షాపులను తక్షణమే అరికట్టాలని పిలుపునిచ్చారు. నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ సందర్భంగా ముఖ్యమైనఅంశాలనుప్రస్తావించారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్లు జడ్పిటిసిలు ఎంపీపీలు సర్పంచులు ఉప సర్పంచులు గ్రామ పార్టీ కన్వీనర్లు వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైల్వే ఓవర్,అండర్ బ్రిడ్జి భూసేకరణ పనులు వేగవంతం చేయాలి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు జిల్లాలో 8 ప్రదేశాలలో రైల్వే ఓవర్ బ్రిడ్జి,రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణాలకు సంబంధించి భూసేకరణ పనులు వేగవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారుల ను ఆదేశించారు. జిల్లాలో నిర్మించనున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి/రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణాలకు సంబంధించి భూసేకరణపై అధికారులతో మంగళవారం కలెక్టరేట్ నుండి సంబంధిత అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏలూరులోని పవర్ పేట గేటు వద్ద ,దెందులూరు మండలంలోని సీతంపేట, శ్రీరామవరం, జాతీయ రహదారిని అనుకుని భీమడోలు రైల్వే గేట్, పూళ్ల ,కైకరం,చేబ్రోలు, ఉంగుటూరు స్టేషన్ వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి/,రైల్వే అండర్ బ్రిడ్జిల నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ పనులు నిర్దేశించిన సమయంలోగా పూర్తిచేయాలన్నారు. భూసేకరణలో ప్రజలు నుండి ఎటువంటి అభ్యంతరాలు లేకుండా, ఎటువంటి శాంతిభద్రతల సమస్యలు లేకుండా చూడాలన్నారు. డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, సంబంధిత మండలాల తహసీల్దార్లు,రైల్వేఅధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణ పాలెం - గంగన్నగూడెం రోడ్డుకు మోక్షం లేదా ?





- మారుమూల గ్రామాల రోడ్లు పై నాయకులు దృష్టి పెట్టరా ?
- బాలింతలు గర్భిణీలకు విద్యార్థుల పట్ల నిర్లక్ష్యమా ?

**కొయ్యలగూడెం రూరల్ ,మేజర్ న్యూస్** : గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు గోతులు పడి కనీసం నడిచి వెళ్ళడానికి వీలు లేని విధంగా కృష్ణ పాలెం,గంగన్నగూడెం వరకు పెద్ద పెద్ద గోతులతో అడుగు తీసి అడుగు వేయలేని విధంగా ఉన్నాయని,సైకిల్‌పై కానీ ,మోటార్ సైకిల్ ,ఆటో, ట్రాక్టర్ , వంటి చిన్న వాహనం నుంచి పెద్ద వాహనం వరకు ఆ గోతులు దాటి వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిందేనని ప్రయాణోదకులు ప్రజలు అంటున్నారు. ఈ సందర్భంగా గంగన్నగూడెం, కృష్ణపాలెం గ్రామాలలో నివసిస్తున్న అటువంటి ప్రజలు నిత్యం గోతులు మార్గం ద్వారా మండల కేంద్రానికి చేరుకోవాలి అని చెబుతున్నారు. గవరవరం గ్రామం నుండి మొదలుకొని కృష్ణపాలెం మీదగా గంగన్నగూడెం గ్రామం చేరుకోవాలంటే సుమారు పది కిలోమీటర్ల లోపు ప్రయాణం గజానికి ఒక గొయ్యి ఏర్పడడంతో వెన్నుముక విరుగుతుందని , సామాన్యులకు నుండి గర్భిణీ స్త్రీల వరకు తీవ్రమైన ఇబ్బందులకు ఎదుర్కొంటున్నామని పురిటి నొప్పుల కంటే గోతుల భయంతో వణుకు పుడుతుందని గర్భిణీలు చెబుతున్నారు. ఈ మార్గం ద్వారా ప్రయాణం సమయం కూడా వృధా ప్రయాసం అవుతుందని తెలియజేస్తున్నారు.గ్రామీణ ప్రాంతాల నుండి చదువుకొనుటకు విద్యార్థిని విద్యార్థులు ఆటోలు ద్వారా లేదా ప్రైవేటు స్కూల్ వాహనాల ద్వారా పట్టణ కేంద్రానికి చేరుకోవాలి. అదే మార్గం ద్వారా తిరిగి స్వగ్రామాలకు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సి వస్తుందని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. చుట్టుపక్కల గ్రామాలలో విద్య ,వైద్యం వంటి మౌలిక సదుపాయాల కోసం పల్లెటూరు నుంచి మండల కేంద్రానికి గర్భిణీ స్త్రీలు, బాలింతలు ,108 వాహనం ద్వారా అదే రోడ్డు మార్గం లో గోతులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని , గవరవరం హై స్కూల్ వద్ద నుండి గంగన్నగూడెం వరకు రోడ్డు పూర్తిగా ఎర్ర గ్రావెల్ తో ఉండుటవలన వర్షాకాలం వస్తే నీరు నిలిచిపోయి నిత్యం పొలాలకు వెళ్లి పని చేసుకుని వచ్చే కూలీలు గోతులలో పడి తొట్రిల్లుతున్నామని ప్రజలు అంటున్నారు.ఇకనైనా ఉన్నత అధికారులు నాయకులు, మారుమూల గ్రామాల రహదారి సమస్యను పరిష్కరించాలని రెండు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# ఇంటి పేర్లు ,తల్లి తండ్రుల పేర్లు లేకుండా 10వ తరగతి మార్కుల జాబితా

- ఎబివిపి ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ఎఆర్‌కెఆర్ విద్యార్థుల ఆందోళన



**భీమవరం,మేజర్‌న్యూస్** : భీమవరం పట్టణంలోని ఏ.ఆర్.కె.ఆర్ ప్రభుత్వ పాఠశాలలో 2025 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల ఒరిజినల్ మార్కుల జాబితాలో తల్లిదండ్రుల ఇంటిపేర్లు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యతో దాదాపు 100 మందికి పైగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కలెక్టరేట్ వద్ద ఆందోళన చేపట్టారు.అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) భీమవరం శాఖ ఆధ్వర్యంలో జరిగిన నిరసనలో బాధిత విద్యార్థులు తమ సమస్యలను అధికారులకు వివరించారు.పాఠశాల సిబ్బంది చెప్పిన వివరాల ప్రకారం, గతంలో ప్రధానోపాధ్యాయులు ,సిబ్బంది నిర్లక్ష్యం, కంప్యూటర్ ఆపరేటర్ లేకపోవడం వంటి కారణాలతో ఆన్‌లైన్ డేటా ఎంట్రీలో లోపాలు జరిగాయని తెలిపారు.ఈ సమస్యపై డిఇఒ నారాయణిని అనేకసార్లు సంప్రదించినప్పటికీ సరైన స్పందన లభించలేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపోతే, ఇంటర్మీడియట్ పరీక్షల రుసుము చెల్లింపులకు ఈ నెల 15వ తేదీ చివరి గడువు కావడంతో, మార్కుల జాబితాలు అందకపోతే విద్యార్థులు పరీక్షలకు దరఖాస్తు చేసుకోలేని పరిస్థితి ఏర్పడింది.

ఈ నేపథ్యంలో విద్యార్థులు,ఏబీవీపీ ప్రతినిధులు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించి, మార్కుల జాబితాలను తక్షణం సరిచేసి అందజేయాలని, నిర్లక్ష్యం చేసిన పాఠశాల మాజీ సిబ్బంది, ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణపై దర్యాప్తు చేసి తగిన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ భీమవరం విభాగ్ కన్వీనర్ కాయిత డిన్ను చందు, పట్టణ సహ కార్యదర్శి రోహిత్, విక్రమ్,సాయిరాం, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ‘భరోసా ’ లేని ‘ రైతు ’ సేవా కేంద్రం

- అలంకారప్రాయంగానే భవనం - పట్టించుకోని అధికారులు - ప్రజాప్రతినిధులు

**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్** : రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది అధికారులు ప్రజాప్రతినిధులు చెప్పే మాట. రైతు మాట దేవుడెరుగు రైతు భరోసా కేంద్రం మాట ఏమిటంటు రైతులు ప్రశ్నిస్తున్నారు. మండలంలోని దుద్దుకూరు గ్రామంలో గత ప్రభుత్వం నిర్మించిన రైతు భరోసా కేంద్రం అలంకార ప్రాయంగా ఉంది.అన్నదాతలకు అన్ని విధాల అండగా ఉండేందుకు గ్రామస్థాయిలో ఏర్పాటుచేసిన రైతు భరోసా కేంద్రం రైతులకు ఆమడ దూరంలో ఉంది.అన్నదాతలు దూర ప్రాంతాలకు వెళ్లి ప్రయాస పడకుండా ఉండేందుకు గత ప్రభుత్వం గ్రామస్థాయిలో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసింది. విత్తనాలు మొదలుకొని పంట అమ్ముకునేంతవరకు రైతులకు అండగా ఉండి సూచనలు సలహాలు ఇచ్చేందుకు ఉపయోగపడతాయని వీటిని ఏర్పాటు చేశారు. కానీ రైతులకు సేవలు అందించక పోవడంతో అన్నదాతలకు అందని ద్రాక్షగా మిగిలింది. సంబంధిత శాఖ సిబ్బంది దుద్దుకూరు రైతు భరోసా కేంద్రానికి రాకుండా తెల్లంవారిగూడెంలోని సచివాలయంలో విధులు నిర్వహించడంతో దుద్దుకూరు గ్రామ సమీప రైతులకు ఉపయోగకరంగా లేకపోయిందంటూ



స్థానిక రైతులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం అందించే సేవలు రైతులకు అందడం లేదని చెబుతున్నారు. సంబంధిత శాఖ సిబ్బంది ఇక్కడికి రాకపోవడంతో లక్షలాది రూపాయలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం నిరూప యోగంగా ఉందని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ భవనాలను వినియోగం లోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

## పోలీస్ స్టేషన్‌కు వచ్చే వారికి మెరుగైన సేవలు

- రిసెప్షనిస్టలకు వన్ డే వర్క్ షాప్‌లో జిల్లా ఎస్పీ శివ కిషోర్



**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల రిసెప్షనిస్టలకు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో ఒక రోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వర్క్ షాప్ ప్రధాన లక్ష్యాలు పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదిదారులకు మెరుగైన సేవలందించడం, పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం పెంచడం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని,సూచనలు, ఆదేశాలు ఇచ్చారు.రిసెప్షనిస్టల విధి నిర్వహణ, ప్రజా సంబంధాలపై లోతైన మార్గదర్శకాలను అందించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదిదారుడిని మర్యాద పూర్వకంగా పలకరించాలి. వారిని కూర్చోబెట్టి, మంచి నీరు అందించడం ద్వారా సౌకర్యాన్ని కల్పించాలని,పోలీస్ స్టేషన్ల వద్ద ప్రజలకు మొదట కనిపించే ముఖాలు రిసెప్షనిస్ట్ లే కాబట్టి, వారు పోలీస్ శాఖ గౌరవాన్ని ప్రతిబింబించేలా నడుచుకోవాలన్నారు.ఫిర్యాదుల సమస్యలకు సంబంధించిన అన్ని వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని,తక్షణమే సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్లడంలో ఏ మాత్రం ఆలస్యం చేయ కూడదన్నారు. వారు పడుతున్న బాధను అర్థం చేసుకొని,ఓపికతో వినాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్య చంద్రరావు, కైకలూరు రూరల్ ఇన్స్పెక్టర్ వి రవికుమార్,డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ హబీబ్ భాషా, మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ నాగమణి ,జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ రిసెప్షన్ లో పనిచేసే మహిళా,పురుష పోలీసు, సిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్‌పై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలి



**కైకలూరు,మేజర్ న్యూస్** : రూరల్ సర్కిల్ పరిధిలోని కలిదిండి, మండవల్లి, ముదినేపల్లి, కైకలూరు రూరల్,టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని మహిళా పోలీసులతో రూరల్ సిఐ వి.రవికుమార్,టౌన్ ఎస్ఐ శ్రీనివాస్,సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మహిళా పోలీసులను ఉద్దేశించి సిఐ మాట్లాడుతూ మహిళా పోలీసులందరూ తప్పనిసరిగా వారికి నియమించిన గ్రామాలలో ఇన్ఫర్మేషన్ ఏర్పాటు చేసుకొని, గ్రామాలలో దీపావళి సందర్భంగా ఎవరైనా మందు గుండు సామాగ్రి డంప్ చేసినట్లయితే తగు సమాచారం ముందుగానే తెలుసుకోవాలన్నారు.అనుమతులు లేకుండా ఎవరైనా మందు గుండు సామాగ్రి అమ్మిన యెడల వారి గురించి సమాచారం స్వీకరించి అధికారులకు తెలపాలి అన్నారు.క్రాకర్స్ షాపుల వద్ద భద్రత ఏర్పాటు చేశారో లేదో ప్రతిరోజు పరిశీలించ వలసిందిగా తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది.మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## తిరుమలాపురం జడ్పీ హైస్కూల్‌కు కంప్యూటర్ బహూకరించిన ఎస్‌బిఐ



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** మండలంలోని తిరుమలాపురం జడ్పీ ఉన్నత పాఠశాలకు మంగళవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా టౌన్ బ్రాంచ్ మేనేజర్ పి.రమా సతీష్ కుమార్ సుమారు రూ.30 వేల విలువ గల కంప్యూటర్‌ను బహుకరిం చారు. హై స్కూల్ హెడ్మాస్టర్ కె.భీమరాజు ఉపాధ్యాయుల అభ్యర్ధన మేరకు బ్రాంచ్ మేనేజర్ రమా సతీష్ కుమార్ అందజేశారు.వారి దాతృత్వంనకు ఎస్ఎంసి చైర్మన్ వెలగల సత్యనారాయణ,గ్రామ పెద్దలు, ఉపాధ్యాయ సిబ్బంది, హెడ్మాస్టర్ భీమరాజు ప్రశంసించారు. ఈ కార్యక్రమ ంలో ఎస్బిఐ బ్రాంచ్ ఫీల్డ్ ఆఫీసర్ కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# అన్న దమ్ములిద్దరూ డీఎస్సీ ఉపాధ్యాయులే : తల్లి,తండ్రి కూడా టీచర్లే

– ఒకే రకమైన ప్రభుత్వ ఉద్యోగంలో ఒకే కుటుంబం నుండి నలుగురు



**ఏలూరు,మేజర్ న్యూస్:**అన్న దమ్ములిద్దరూ డీఎస్సీ ఉపాధ్యాయులుగా నియమితులయ్యారు.ఆ కుటుంబంలో తల్లి తండ్రి, వారి ఇద్దరు కుమారులు టీచర్లే కావడం విశేషం.తండ్రి ఎండి రెహమాన్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు పెదపాడు మండలం కొక్కెరపాడు పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్ గా పనిచేస్తున్నారు. తల్లి షేక్ షకీలా ఏలూరు రూరల్ మండలం మరడాని రంగారావు కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాల నందు సెకండరీ గ్రేడ్ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. వృత్తిరీత్యా వీరిద్దరూ ఉపాధ్యాయులు ప్రవృత్తి రీత్యా ఈ దంపతులిరువురు ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ శాశ్వత కుటుంబ సభ్యులు.వారి వృత్తి నిబద్ధతను నిత్యం పరిశీలన చేస్తూ పెరిగిన ఇద్దరు బిడ్డలలో రెండవవాడు మహమ్మద్ లతీఫ్ (2024 తెలంగాణ డిఎస్సిలో నాన్ లోకల్ కోటాలో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా ఉద్యోగం పొంది హైదరాబాదులో ఉద్యోగం చేస్తూ మరో ప్రయత్నంగా ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీ 2025లో తన సహోదరుడుని (అన్నని) కూడా ప్రేరేపిస్తూ తాను కూడా డీఎస్సీ పరీక్ష రాసి మంచి ర్యాంకులు సాధించి ప్రస్తుతం గాంధీనగర్ ఉన్నత పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్లుగా ఎంపికయ్యారు.ఈ వార్త తల్లిదండ్రులకు ఎనలేని సంతోషాన్ని ఇచ్చింది. అదే సమయంలో తన అన్నయ్య మహమ్మద్ సాదిక్ కూడా తల్లిదండ్రులను, తన సహోదరుడను దగ్గర నుండి గమనించి తాను కూడా ఎలాగైనా ఉపాధ్యాయ వృత్తిలోకి రావాలని బలమైన దృఢ సంకల్పంతో ప్రయత్నించి మొదటి ప్రయత్నంలోనే సక్సెస్ కావడం విశేషం. లక్ష్యం ఏర్పాటు చేసుకోవడం కాదు ఆ లక్ష్యసాధనలో తల్లిదండ్రుల నుండి స్ఫూర్తిని పొంది తల్లిదండ్రులు చేస్తున్న వృత్తిని తాము కూడా చేయాలనే సంకల్ప బలంతో వెరువని ప్రయత్నం చేసి 2025 మెగా డీఎస్సీలో విజయం సాధించి నేడు ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించడమే కాకుండా ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ కుటుంబంలోకి ప్రవేశించడాన్ని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వారిని అభినందిస్తోంది.

# లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి సిఎం సహాయనిధి అందించిన విప్ నాయకర్



**నరసాపురం,మేజర్ న్యూస్** : పట్టణంలోని పలు వార్డులలో ముఖ్యమంత్రి సహాయ నిధి దరఖాస్తుదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ చెక్కులను అందించారు.మంగళవారం ఈ కార్యక్రమం జరిగింది.17 చెక్కులకుగాను మొత్తం రూ.11,58,625 లబ్ధిదారులకు అందించారు.శ్రీహరిపేటకు చెందిన పరస వెంకటేశ్వరరావుకు రూ,1,26,687,మున్సిఫ్‌గారి వీధికి చెందినకొప్పిశెట్టి నాగరాజు రూ 18,400, కావలి ఆదినారాయణ వీధికి చెందిన మానెం గుర్లింగ దుర్గ వర ప్రసాద్ కురూ 32,324 చెన్నాప్రగడ శశిరేఖ31,921, టైలర్‌పేటకు చెందిన కారుమూరి కామాక్షి కి రూ 30,028,అధికారి సూరిబాబు కు రూ 1,64,318, వలవలవారి వీధికి చెందిన సులక్షణ దేవి బండారు రూ 40,028,మైలా పార్వతీ కుమార్తె బేబీకి రూ 92,610, మృత్యుంజయ నగర్‌కు చెందిన సాదనాల నాగేశ్వరరావుకు రూ 45,200, పీచుపాలెంకు చెందిన కారిచర్ల లింగమూర్తి నాయుడుకు రూ 68,991,మొహమ్మద్ జాఫర్కు రూ 48,895,ఎన్టీఆర్ కాలనీకి చెందిన మదనకాయల సత్య దావీదు కుమార్ కు రూ 60,311,వీవర్స్ కాలనీకి చెందిన గణపబత్తుల జయలక్ష్మి కి రూ 62,205, మోకా లక్ష్మికి రూ 23,920, స్కావెంజర్స్ కాలనీకి చెందిన మల్లుల దైవ కుమారికి రూ 31,278,చిన్నమామిడిపల్లికి చెందిన అడిదెల డానియేల్‌కి రూ 1,70,504, కోళ్ళ మురళీ కృష్ణ కు రూ 41,192 చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో నరసాపురం నియోజకవర్గంలోని జనసేన టీడీపీ,బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## 16న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమావేశం

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికేయంయు) ఏలూరు జిల్లా కార్యవర్గ సమావేశం ఈనెల 16న ఏలూరులో జరుగుతుందని బికేయంయు జిల్లాఅధ్యక్ష కార్యదర్శు లు కంచర్ల గురవయ్య,బండి వెంకటేశ్వరరావు తెలిపారు. సమావేశం ఈనెల 16వ తేదీ గురువారం ఉదయం 10 గంటల కు సిపిఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనంలో జరుగుతుంద న్నారు. సమావేశానికి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్ కోటేశ్వరరావు, ఆవుల శేఖర్ లతోపాటు సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, బికేఎంయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కలిశెట్టి వెంకట్రావు పాల్గొంటున్నారని తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు సమావేశం ప్రాధాన్యతను గుర్తించి సకాలంలో హాజరు కావలసిందిగా కోరారు.

# పేద ,మధ్య తరగతి ప్రజల అభివృద్ధి కోసమే జీఎస్టీ తగ్గింపు

– విప్ బొమ్మిడి నాయకర్ ,టిడిపి నేత 'పొత్తూరి ' వెల్లడి



**నరసాపురం, మేజర్ న్యూస్** : పట్టణం లోని 13వ వార్డులో కేవైకే ఐరన్ అండ్ సిమెంట్ షాప్ వద్ద సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.ఈకార్యక్రమంలో ప్రభుత్వ విప్, బొమ్మిడి నాయకర్,నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరిరామరాజులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.సిమెంట్ బస్తాకు రూ.25 వరకు,టన్ను ఇనుముకు రూ 15వేలు వరకు జీఎస్టీ తగ్గించడం వల్ల ప్రజలకు గణనీయమైన లాభం కలుగుతుందని వారు వివరించారు. ఈ జీఎస్టీ తగ్గింపుతో గృహ నిర్మాణం మరింత చౌకగా మారి, పేద కుటుంబాలు, గృహ నిర్మాణ కార్మికులు, మధ్యతరగతి ప్రజలకుఊరట లభిస్తుందన్నారు. ఈ సూపర్ జీఎస్టీ 2.0 సంస్కరణలు దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఐ టీ అండ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు తీసుకున్న దూరదృష్టి నిర్ణయాల ఫలితమని వారు పేర్కొన్నారు.ప్రజల భారం తగ్గించడమే లక్ష్యంగా ఈ కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయం సామాన్యుల సంక్షేమం వైపు దారి చూపుతోందని వారు అభిప్రాయపడ్డారు.ఇంత మేలు చేస్తున్న ఈ కూటమి ప్రభుత్వానికి ప్రజలు వెన్నంటే ఉండాలని, ప్రజల మద్దతు మరింత బలంగా కూటమి ప్రభుత్వానికి అందించాలని నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, నరసాపురం పట్టణ అధ్యక్షులు– ఏఎంసి చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కమిటి కన్వీనర్– మాజీ ఏఎంసి చైర్మన్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, ఆర్డీవో దాసి రాజు, మున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్య, తాసిల్దార్ ఐవివి సత్యనారాయణ, షేక్ యూనిస్ బేగం, సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు అధికారి అనంత రామారావు, శంకు భాస్కర్ నాయుడు మాజీ వైస్ మున్సిపల్ చైర్మన్ పొన్నాల నాగబాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ భూపతి నరేష్, నరసాపురం మండల అధ్యక్షులు వాతాడి ఉమా మహేశ్వరరావు, మొగల్తూరు మండల అధ్యక్షులు గుబ్బల నాగరాజు, నరసాపురం పట్టణ ప్రధాన కార్యదర్శి కొప్పాడ ఉమా మహేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి అందే రామకృష్ణ, నీటి సంఘం అధ్యక్షులు పెదపాటి శాంతరాజు, అధికారి కిరణ్,మావూరి ఆనంద్ కుమార్,పాల రాంబాబు, తిరుమాని గోవిందరాజు, నాగిడి రాంబాబు, రేవు కృష్ణ, ప్రభుత్వ అధికారులు నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బీజేపీ, పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెత్త వినియోగంపై అవగాహన కల్పించాలి : డిఎల్‌పిఓ జ్యోతిర్మయి



**మొగల్తూరు, మేజర్ న్యూస్** : గృహ వినియోగదారులు తడి, పొడి చెత్తను వేరుగా వేసేలా ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించాలని డివిజనల్ పంచాయతీ అధికారి జ్యోతిర్మయి అన్నారు. మంగళవారం మండలంలోని రామన్నపాలెంలో నర్సాపురం, మొగల్తూరు, యలమంచిలి మండలాలకు చెందిన క్లస్టర్ రిసోర్స్ పర్సన్ కు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డి ఎల్ పి ఓ జ్యోతిర్మయి మాట్లాడుతూ తడి పొడి చెత్తను కలిపి వేయడం ద్వారా అనేక అనర్థాలు వస్తున్నాయని, చెత్త సేకరణ చేసేవారికి వేరువేరుగా అందించాలన్నారు. క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆమె కోరారు. చెత్తను వేరుగా వేయటం వల్ల కృత్రిమ ఎరువు తయారు చేసుకునేందుకు అవకాశం ఉంటుందని డిఎల్పిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడ్వర్డ్, మొగల్తూరు నరసాపురం యలమంచిలి మండలాల డిప్యూటీ ఎండిఓ లు పాల్గొన్నారు.

## సైబల్ నేరాలపై ప్రజలు అవగాహనతో ఉండాలి : సిఐ రాజశేఖర్



**పెదవేగి మేజర్ న్యూస్** : సైబర్ నేరాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరం అని పెదవేగి సీఐ రాజశేఖర్ అన్నారు. సోమవారం రాత్రి పెదవేగి మండలంలోని కూచింపూడి పంచాయతీ పరిధిలో గల గోవింద వారి గూడెంలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ రాజశేఖర్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో సైబర్ నేరాల బారినపడి మోసపోతున్న వారి సంఖ్య పెరిగిపోయిందని, ప్రజలు ఇటువంటి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.నేరాలకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉత్పన్నమైతే నేరుగా పోలీసువారితో సంప్రదించాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న కొన్ని సైబర్ నరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో గ్రామస్తులు తానంకి సురేష్, తేళ్ళ నాగరాజు, తనగల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు సీలింగ్ ఫ్యాన్స్ పెడస్టల్ ఫ్యాన్ అందజేత



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** పట్టణ పరిధిలో గల జీవీఎ స్వీఆర్ మున్సిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్‌కు తిల్లపూడి వాస్తవ్యులు. ప్రముఖ పారిశ్రామిక వేత్త . మానవతావాది కామిశెట్టి అయ్యప్ప నాయుడు సౌజన్యంతో విద్యార్థుల సౌకర్యార్థం కొరకు పెడస్టల్ ఫ్యాన్. సీలింగ్ ఫ్యాన్స్ అందజేశారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు భవానీ ప్రసాద్ రాయపూడి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏదో ఒక రూపాన మా స్కూలు విద్యార్థులకు ఉపయోగపడే ఐటమ్స్ అందజేస్తూ మా పాఠశాల అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతున్నారని. పాఠశాలకు ఏ అవసరం వచ్చిన నేనున్నానని భరోసా కల్పిస్తూ విద్యార్థుల విద్యాభివృద్ధికి పాటుపడుతున్న అయ్యప్ప నాయుడు సేవలు అపూర్వమని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జివెంకటేశ్వర్లు.మధుసూదన్ రెడ్డి.లీలాకుమారి.సరిత. విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దివ్య క్షేత్రంలో అన్న ప్రసాద వితరణ



**టి.నర్సాపురం,మేజర్ న్యూస్ :** శ్రీ అన్నపూర్ణ విశాలాక్షి సమితి కాశీ విశ్వేశ్వర స్వామి వారి దివ్య క్షేత్ర ప్రాంగణంలో అన్నదాన భవనం నందు మంగళవారం 13వ రోజు మాల ధరించిన భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం బంధంచర్ల గ్రామానికి చెందిన గంట సత్యనారాయణ, సత్యవతి దంపతుల సహకారంతో అమెరికాలో ఉంటున్న వారి మనవడు చిట్టూరి ధృవ ఆదిత్య పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

ఈ సందర్భంగా అన్నదాన కమిటీ సభ్యులు మాట్లాడుతూ దాతల సహకారంతో ప్రతి సంవత్సరం వివిధ రకాల మాల ధరించి దీక్ష చేపట్టిన స్వామీ లతోపాటు ఆలయానికి వచ్చిన భక్తులకి కూడా అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేయడం జరుగుతుందని,ఈ సంవత్సరం సుబ్రమణ్య స్వామి షష్టి నవంబర్ 26 వరకు మాల ధరించిన భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం కొనసాగుతూనే ఉంటుందని ఇంత గొప్ప కార్యక్రమం దాతల సహకారంతో నే చేయడం జరుగుతుందని ఎవరైనా మాల ధరించిన స్వాములు ఉంటే ఈ క్షేత్రంలో జరిగే అన్న ప్రసాదాన్ని స్వీకరించవచ్చని వారు తెలిపారు.

# టిప్పర్ ఢీకొని ఒక యువకుడు మృతి

## : మరొకరి పరిస్థితి విషమం



(మృత దేహం)



(విషమంగా ఉన్న యువకుడిని కాకినాడ తరలిస్తున్న దృశ్యం)



( ఫైల్ ఫోటో )



(స్వల్ప గాయాలతో బయటపడిన యువకుడు)

### - పేరుపాలెం బీచ్‌కి బుల్లెట్‌పై వెళుతుండగా జరిగిన దుర్ఘటన

**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** నర్సాపురం రోడ్డులో బుల్లెట్ పై వెళ్తున్న ముగ్గురు యువకులను టిప్పర్ ఢీకొని ఒకరు మృతి చెందగా మరొకరి పరిస్థితి విషమంగా ఉంది.విషమంగా ఉన్న యువకుడిని మెరుగైన వైద్యం కోసం పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రి నుండి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్‌లో తరలించారు.తణుకు పట్టణానికి చెందిన ముగ్గురు యువకులు పేరుపాలెం బీచ్‌కి వెళ్లేందుకు బయలుదేరి వెళుతుండగా ఈ సంఘటన జరిగింది.మహేష్ రాజు అనే యువకుడు సంఘటన స్థలం దగ్గర మృతి చెందాడు.

పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ముగ్గురు యువకులు 25 సంవత్సరాలలోపు వయసు గలవారు. టిప్పర్ డ్రైవర్ పరారైనట్లు రూరల్ సబ్ ఇన్స్పెక్టర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలిపారు. కేసు దర్యాప్తు చేసి కేసు నమోదు చేశారు,

# అన్ని ఫ్యాక్టరీలు భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి





- ప్రమాదాల నివారణకు సమగ్ర చర్యలు
- మాక్ డ్రిల్లులు,భద్రతా మాన్యువల్ తప్పనిసరి

**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా స్థాయీ పారిశ్రామిక భద్రతా కమిట,క్రైసిస్ గ్రూపులు కమిటీ సమావేశాన్ని ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫాక్టరీస్, సేఫ్టీ అధికారులతో కలసి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన నిర్వహించారు. జిల్లాలో ఏ కేటగిరి 04,బి 1 కేటగిరి 26,బి2 కేటగిరి 6 మొత్తం 36 పరిశ్రమలు మీద భద్రత ప్రమాణాలపై సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ఫ్యాక్టరీకి తప్పనిసరిగా భద్రతా అధికారిని నియమించి, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన భద్రతా చర్యలను అమలు చేసి రొటీన్‌గా మాక్ డ్రిల్‌లు నిర్వహించాలన్నారు. భద్రతా వృత్తాలు, జోన్లు ఏర్పాటు చెయ్యాలని, ప్రజలు కూడా ప్రమాదాలు జరిగే సమయంలో అప్రమత్తంగా ఉండేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. భద్రతా చర్యలుపై ప్రతి ఫ్యాక్టరీ 30 రోజుల్లోగా పూర్తి నివేదికను సమర్పించాలని, ఈనెలలో ప్రతి ఫ్యాక్టరీలో మాక్ డ్రిల్ ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు.ఇందులో ఆన్-సైట్ ,ఆఫ్-సైట్ భద్రతా చర్యలు, మాక్ డ్రిల్ ఫలితాలు,హెచ్చరిక వ్యవస్థ పనితీరుపై ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించి నివేదికలు అందజేయాలన్నారు.ఏదైనా అనుకోని ప్రమాదం సంభవిస్తే ఆటోమేటిక్ అలారం, ఎస్ఎమ్ఎస్ సిస్టమ్ ద్వారా సంబంధించిన అధికారులు వెంటనే అప్రమత్తం కావలసిన వ్యవస్థను ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమలు కేంద్రం జియం పి.సుబ్రహ్మణ్యేశ్వరరావు,జిల్లా పరిశ్రమలు తనిఖీ అధికారి కె. కృష్ణమూర్తి, ఐటిడిఏ పివో కె.రాములు నాయక్, ప్రాంతీయ కాలుష్య నియంత్రణ మండలి ఇఇ కె.వెంకటేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.పి.జె. అమృతం, జిల్లా స్కిల్ డెవలప్మెంటు అధికారి యన్.జితేంద్రబాబు, జిల్లా మత్స్యశాఖ డిడి బి.నర్సయ్యా, జిల్లా ట్రాన్స్ పోర్టు అధికారి యస్.బి. శేఖరు, వివిధ శాఖల అధికారులు, వివిధ పరిశ్రమలుసేఫ్టీఅధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గూగుల్ రాకతో యువతకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు

**- ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్**





**శ్రీశైలం / పెదవేగి, మేజర్ న్యూస్:** ఎన్డీఏ సారథ్యంలో రాష్ట్రంలో సాంకేతిక విప్లవం ప్రారంభమైందని, అమెరికా వెలుపల గూగుల్ ఏర్పాటు చేసిన అతి పెద్ద ఏఐ కేంద్రం విశాఖపట్నంలో ఏర్పాటు కావటం అందుకు ఒక నిదర్శనం అని, ఒకవైపు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూనే మరోవైపు రాష్ట్రం సమగ్ర అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో పయనిస్తుందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. ఈనెల 16వ తేదీన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శ్రీశైలం పర్యటన నేపథ్యంలో జరుగుతున్న ఏర్పాట్ల పర్యవేక్షణలో భాగంగా మంగళవారం ఉదయం ఎమ్మెల్యే చింతమనేని శ్రీశైలం చేరుకుని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ స్టాంపులు శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ,టిడిపి సీనియర్ నాయకులు కిలారు రాజేష్ తో కలిసి ముందుగా 'సాక్షి గణపతిని' దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైలం మల్లిఖార్జున స్వామి వారిని,అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటైన శ్రీ భ్రమరాంబికా అమ్మవారిని ఎమ్మెల్యే దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన టీడీపీ ప్రజాప్రతినిధుల బృందానికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి వేద ఆశీర్వచనాలను, తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "అటు దైవ బలం - ఇటు ఎనీఏ కూటమి సంకల్పబలం అన్నీ కలిసి రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పయనిస్తుందని తెలిపారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ సర్కార్ ,రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకులు ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలోని కూటమి ప్రభుత్వం సహకారంతో ఈరోజు గూగుల్ వంటి సంస్థ విశాఖ అతిపెద్ద ఏఐ కేంద్రాన్ని స్థాపించడం ఎంతో గర్వించదగ్గ విషయమని తెలిపారు.

## బాధితులకు ఎమ్మెల్యే సహాయనిధి చెక్కులు అందజేత



**కొయ్యలగూడెంరూరల్,మేజర్‌న్యూస్:** ఆపదలో ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో సహాయపడుతుందని శాసన సభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సరిపెల్లి, అచ్యుతాపురం ,పరింపూడి, ఎర్రంపేట, బయన్నగూడెం, గ్రామాలకు చెందిన మందపాటి వెంకటేశ్వర రావు, తాడేపల్లి సత్యవతి, లంక శ్రీనివాస్, కంచర్ల రాజేష్, వరద వెంకట్రావు ,టెక్కం సోమ సాయి,గణేష్ వంటి వారికి చిర్రి బాలరాజు చెక్కులను అందజేయడం జరిగింది.జనసేన పార్టీ అధ్యక్షులు తోట రవి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. శాసనసభ్యులు మాట్లాడుతూ అనారోగ్య ంతో బాధపడుతూ చికిత్సకు సంబంధించిన అవసరాలకు సహాయ నిధి దోహదపడుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎల్లవేళలా సహాయ సహకారాలను అందజేస్తుందని చెప్పారు.

## సిపిఎం నాయకులచే 6వ మహాసభ గోడపత్రిక ఆవిష్కరణ



**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన ఆగిరిపల్లి సుందరయ్య నిలయం (ప్రజా సంఘాల కార్యాలయం కార్యాలయం)లో జరిగే ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం 6వ ఆగిరిపల్లి మండల మహాసభను జయప్రదం చేయవలసినదిగా మండల వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి సత్తు కోటేశ్వరావు కోరారు.ఈ సందర్భంగా మంగళవారం సుందరయ్య నిలయంలోగోడపత్రికను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జహంగీర్ భాష, అర్జున్ రావు బదురునిషా, వర్ధన,సన్నీ, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# గాయపడిన వ్యక్తికి సర్టిఫికెట్ ఇచ్చి న్యాయం చేయాలి

**– ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు వినతి**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు సర్వజన ప్రభుత్వ ఆసుపత్రి సూపర్నిడెంట్ కి గోపాలపురం జనసేన ఇంచార్జ్ దొడ్డి గర్ల సువర్ణ రాజు సారధ్యంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాయింట్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మెండెం సంతోష్ కుమార్ పర్యవేక్షణలో పేలగాని శంకర్ అనే వ్యక్తికి జరిగిన అన్యాయం పై ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ కి ఫిర్యాదు చేశారు.నల్లజర్ల మండలం చీపురుగూడెం గ్రామవాసి పేలగాని శంకర్ ని మారంపూడి వెంకటరత్నం అనే అతను మాంసం కోసే కత్తితో నరకగా గాయమై నల్లజర్ల మండలం హాస్పిటల్ కి రక్తపు మరకలతో వెళ్ళగా మేము చేయలేము మెరుగైన వైద్యం కొరకు ఏలూరు హాస్పిటల్ కి వెళ్లాలని తెలిపారు.ఇక్కడికి వైద్యం కోసం రాగా గాయపడిన శంకర్ కి వైద్యం చేసి రెండోరోజుల్లో పంపించి వేసి తీవ్ర గాయం అయినట్టు సర్టిఫికెట్ ఇవ్వకుండా.సింపుల్ నేచర్ అని వ్రాయగా పోలీసు వారు సరిగా కేసు నమోదు చేయకుండా నరికిన వ్యక్తిని వదిలివేయడం జరిగిందని వివరించారు.ఈ విషయంపై డాక్టర్లని అడగగా సరియైన సమాధానం లేకపోయేసరికి శంకర్‌కి సరిగ్గా న్యాయం జరిపి గాయపడినట్టు సర్టిఫికెట్‌లో సరిగ్గా వ్రాయాలని సూపర్నెంట్ కి ఫిర్యాదు చేస్తూ వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన గోపాలపురం నియోజకవర్గ కన్వీనర్ దొడ్డిగర్ల సువర్ణ రాజు,వీరంకి పండు టౌన్ ప్రెసిడెంట్, రెడ్డి గౌరీ శంకర్ ప్రోగ్రామింగ్ కమిటీ ఇంచార్జ్,సరిది రాజేష్ టౌన్ సెక్రెటరీ ఇల్లా శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు,ఎట్రించి ధర్మేంద్ర,చోడసాని బాపిరాజు జనసేన నల్లజర్ల మండల అధ్యక్షులు,గుండ బత్తుల వరుణ్ కుమార్ చీపురుపల్లి జనసేన అధ్యక్షులు,ఉన్నమట్ల రమేష్ జనసేన సీనియర్ నాయకులు కొత్తపల్లి హరిబాబు, మండల కార్యదర్శి తాళం శెట్టి శ్రీనివాస్,జనసేన సీనియర్ నాయకులు పలగాని శంకర్ గ, జనసేన సైనికులు పాల్గొన్నారు.

# భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కార్తీక మాస మహోత్సవాలు





**– పారదర్శకంగా నిర్వహించాలి : ఆర్డీవో రమణ**

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** మండలంలోని గుర్వాయిగూడెం శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో జరగనున్న కార్తీక మాస మహోత్సవాలలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా విధులు నిర్వహించాలని ఆర్డీవో ఎం.వి.రమణ అన్నారు. స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం కార్తీకమాస మహోత్సవాల నిర్వహణకు వివిధ శాఖల అధికారులతో ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణా ధికారిణి ఆర్ వి.చందన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశంకు ఆర్డిఓ ఎం.వి.రమణ అధ్యక్షత వహించారు. ఆలయ ఈవో చందన మాట్లాడుతూ ఈనెల 22 నుండి నవంబర్ 20 వరకు కార్తీక మాస మహోత్సవాలు, ద్వాత్రింశత 32వ వార్షిక సప్తాహ మహోత్సవములు నిర్వహిస్తున్నామని తెలిపారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సహకరించాలని కోరారు.సమావేశంలో ఎంపీడీవో కెఆర్ఎస్ కృష్ణ ప్రసాద్,డిప్యూటీ ఎమ్మార్వో కె.రమేష్,ట్రాఫిక్ ఎస్ఐ ఎం.కుటుంబరావు, ఫైర్ ఆఫీసర్ జి.అబ్రహం,ఎ.శ్యాంసుందర్ (ఆర్ డబ్ల్యుఎస్ఏఈ) తదితర శాఖ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆర్‌డిఓ రమణను ఈవో చందన సత్కరించారు.

# పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగు యూనిట్లకు సింగిల్ విండో ద్వారా అనుమతులు





**– ఒక కుటుంబంలో ఒకరిని పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దాలి**

**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా పరిశ్రమలు, ఎగుమతులు ప్రోత్సాహక కమిటి సమావేశాన్ని జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ, జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, సంబంధిత శాఖల అధికారులతో కలసి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన ప్రగతిని, పెండింగ్లో ఉన్నవి, భవిషత్తు కార్యాచరణను శాఖలు వారీగా సుదీర్ఘంగా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లా గిరిజన ప్రాంతాల్లో పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగు యూనిట్లు ఎక్కువగా స్థాపించుటకు ప్రత్యేక దృష్టి పెట్టాలని, గిరిజన యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా కల్పించాలన్నారు.

ఐటిడిఏ గిరిజన ఉత్పత్తులను మరింత పెంచి, నాణ్యత, అందమైన ప్యాకింగులు, మార్కెటు సౌకర్యం కల్పించి గిరిజనులకు అధిక లాభాలను వచ్చేలా చర్యలు తీసుకోవాల న్నారు. జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగు యూనిట్లు 200 మంజూరు కాగా ఈ సంవత్సరం 165 లక్ష్యం కాగా, వచ్చే సమావేశానికి 100 యూనిట్లు తగ్గకుండా ప్రారంభించేలా చర్యలు తీసుకుని, అందుకు సంబంధించిన ఫొటోస్, నివేదికను అందజేయాలని ఆదేశించారు. ఋణాలు మంజూరులో ప్రత్యేక దృష్టి సారించాలని, దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న రుణాలను క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిష్కరించాలన్నారు. పరిశ్రమలు,ఫుడ్ ప్రాసెసింగు యూనిట్లు, టూరిజం, వ్యవసాయ అనుబంధ రంగాలు, ఆక్వా రంగాలలో నూతన వరవడులు గుర్తించి, సింగిల్ విండో ద్వారా అనుమతులు మంజూరు చేయాలని, ప్రైవేటు పెట్టుబడులు ఆకర్షించేలా జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో ఐటిడిఏ పివో కె.రాములు నాయక్,జిల్లా పరిశ్రమలు తనిఖీ అధికారి కె.కృష్ణమూర్తి, జిల్లా పరిశ్రమలు కేంద్ర జియం పి.సుబ్రహ్మణ్యేశ్వర రావు,ప్రాంతీయ కాలుష్య నియంత్రణ మండలి ఇఇ కె.వెంకటేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.పి.జె.అమృతం, జిల్లా స్కిల్ డెవలప్మెంటు అధికారి యన్.జితేంద్ర బాబు, జిల్లా మత్స్యశాఖ డిడి బి.నర్సయ్య, జిల్లా ట్రాన్స్ పోర్టు అధికారి యస్.బి.శేఖరు, వివిధ శాఖల అధికారులు, పరిశ్రమలు సేఫ్టీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పిఎం వికసిప్ భారత్ రోజ్ గార్ పథకంపై అవగాహన కల్పించాలి



**భీమవరం,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు మంగళవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పీఎంవిబిఆర్ వై పథకం అమలుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్గార్ యోజన పథకాన్ని భారత ప్రధాని ఆగస్టు 1,2025న ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి వికసిత్త భారత రోజ్గార్ యోజన పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం రెండు సంవత్సరాల కాలంలో 3.5 కోట్లకు పైగా ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో ప్రోత్సాహకాలను అందించనున్నట్లు తెలిపారు. 2025 ఆగస్టు ఒకటి నుండి 2027 జులై 31 మధ్యకాలంలో కల్పించిన ఉద్యోగాలకు ఈ పథకం ప్రయోజనాలు వర్తిస్తాయి అన్నారు. తొలిసారిగా ఈపీఎఫ్ లో నమోదు చేసుకున్న ఉద్యోగులకు వారి ఒక నెల ఈపీఎఫ్ వేతన మొత్తాన్ని 15 వేల వరకు రెండు విడతలలో అందించడం జరుగుతుందన్నారు. ఈపీఎఫ్‌లో నమోదు చేసుకున్న సంస్థలు కనీసం 6 నెలల పాటు నిరంతర ప్రాతిపదికన కనీసం ఇద్దరు నుండి 5 మంది అదనపు ఉద్యోగులను నియమించుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రైవేటు రంగ సంస్థలు ఈపీఎఫ్ పోస్టర్లో ఎంప్లాయ్ లాగిన్ నందు నమోదు చేసుకోవాల్సి ఉంటుందని, దీనికి జీఎస్టీ, పాన్, బ్యాంక్ అకౌంట్ జత చేయాలన్నారు. ఈ సమావేశంలో భీమవరం పిఎఫ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి డి. ఎలీషా రావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు మంగపతి రావు, జిల్లా ఉపాధి కల్పనాధికారి వి.వరలక్ష్మి, సహాయ ఉపాధి కల్పనాది కారి పి.నిరుపమ,యంగ్ ప్రొఫెషనల్ఎం.కృష్ణారెడ్డి, పాల్గొన్నారు.

## టిడిపి ప్రచార సభకు ఎన్‌టిఆర్ జంగారెడ్డిగూడెం విచ్చేసి 43 ఏళ్ళు



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** విశ్వవిఖ్యాత నట సార్వభౌమ డాక్టర్ నందమూరి తారక రామా రావు జంగారెడ్డిగూడెం మొట్టమొదటిసారిగా విచ్చేసి ఈ నెల 14 నాటికి 43 సంవత్సరాలు అయింది. తెలుగుదేశం పార్టీ ప్రచార కార్యక్రమంలో భాగంగా చైతన్య రథం పై జంగారెడ్డి గూడెంలో సభ జరిగింది.ఈ సభలో పాల్గొనే అవకాశం నాకు లభించిందని టిడిపి సీనియర్ నాయకులు షేక్ ముస్తఫా మీడియాకు తెలిపారు. ఈ వేదిక మీద ఆనాడు నడింపల్లి సత్యనారాయణ రాజు (తెలుగుదేశం రాజు), దారం భీముడు, దారం సత్యనారాయణ, బొబ్బర రాజ్ పాల్ కుమార్,ఎస్ఎస్ ఇస్మాయిల్, దల్లి కృష్ణారెడ్డి,సూరి కృష్ణ కేవిఎల్ఎం రాజు,చిలుకూరి కృష్ణ ,తదితరులు పాల్గొన్నారు. ఆనాటి స్మృతులను టిడిపి నాయకులు తూటిగుంట దుర్గారావు,నంబూరి రామచంద్ర రాజు, చిట్రోజు తాతాజీ,బొబ్బర రాజ్ పాల్ కుమార్,దారం సత్యనారాయణ,తదితరులు ఆనాటి సభా సమావేశానికి వారు ఏ విధంగా సహకరించింది ఒక ప్రైవేటు ఛానల్ ద్వారా వివరించారు.ఆనాటి ఫోటోను తాము జాగ్రత్త చేసుకొని టిడిపి కే తమ జీవితాలను అంకితం చేసుకుంటున్నామని తెలిపారు.

## రాష్ట్ర టిడిపి బీసీ సాధికార డైరెక్టర్ చేను ప్రసాద్ జన్మదిన వేడుకలు



**జంగారెడ్డిగూడెం, మేజర్ న్యూస్ :** జంగారెడ్డిగూడెంలో మంగళవారం రాష్ట్ర టిడిపి బీసీ సాధికార డైరెక్టర్ చేను ప్రసాద్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని జిల్లా అధికార ప్రతినిధి పెనుమర్తి రామకుమార్, మద్దిపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేడుకలో టిడిపి నాయకులు కోటగిరి ప్రమీల,కొత్తూరు సూరి బాబు,చిట్టూరి నాని,బోడా శ్రీనివాస్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యం పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలి





**– 38వ వార్డులో ఆకస్మికంగా పర్యటించిన జేసి రాహుల్ కుమార్ రెడ్డి**

**భీమవరం,మేజర్ న్యూస్ :** జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మంగళవారం సాయంత్రం స్థానిక మున్సిపల్ అధికారులతో పట్టణం లోని 38వ వార్డులో రైల్వే అండర్ బ్రిడ్జి ప్రాంతంలో ఆకస్మికంగా పర్యటించారు. వార్డులోని పారిశుధ్యం, వాటర్ సప్లై పనితీరును పరిశీలించారు. ప్రతిరోజు ఉదయాన్నే ఇంటింటికి వచ్చి మున్సిపల్ సిబ్బంది చెత్త సేకరణ చేస్తున్నారా అని స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వర్షములు కురుస్తున్నందున ఎక్కడపడితే అక్కడ నీళ్లు నిలవకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులు ఆదేశించారు. డ్రైనేజీలో ఎక్కడా కూడా చెత్త అడ్డు లేకుండా తొలగించాలని అన్నారు. పనులలో ఎక్కడా నాణ్యత లోపములు కనిపించిన సంబంధిత అధికారులు పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సందర్భంలో వార్డులోని గ్రంథాలయం నిర్మాణం కొరకు ఆలోచనలో ఉన్న స్థలమును పరిశీలించారు. ఇరిగేషన్, ఆర్ అండ్ బి, రైల్వే శాఖలలో ఏ శాఖకు సంబంధించిన స్థలమో ఎంక్వయిరీ చేసి తెలియజేయాలని మున్సిపల్ అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ టీ రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. ఈ పర్యటన సందర్భంలో మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ ఏ రాంబాబు, ఎ పి సి లక్ష్మి, మున్సిపల్ ఇంజనీర్ త్రినాథ్ రావు, టి పి ఓ పార్థసారథి, శ్యానిటీ ఇన్స్పెక్టర్ రమణ, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఈ-పంట, ఈ- కెవైసి నూరుశాతం పూర్తి చేయాలి

**– వ్యవసాయాధికారులతో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి టెలి కాన్ఫరెన్స్**



**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లాలో ఈ-పంట, ఈ-కెవైసి నూరుశాతం పనులు త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి వ్యవసాయాధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి మంగళవారం సాయంత్రం ఈ-పంట,ఈ- కెవైసి లపై వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బందితో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో 4.92 లక్షల ఎకరాలకు సంబంధించి ఈ - పంట నమోదు చేయాల్సి ఉండగా, 96.6 శాతం 4.77 లక్షల ఎకరాలలో పూర్తి చేసి, రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలిచామన్నారు. దీనిలో 1. 85 లక్షల ఎకరాలలో వరి సాగు ఉన్నదన్నారు. అదేవిధంగా ఈ-కెవైసి కూడా వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. తుఫాను, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో రైతులు భీమా, పరిహారం పొందాలంటే ఈ-పంట, ఈ- కెవైసి నమోదై ఉండాలన్నారు. కావున గ్రామ స్థాయిలోని వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులకు ఈ-పంట, ఈ- కెవైసి లపై అవగాహన కలిగించి నూరు శాతం ఈ-పంట, ఈ- కెవైసి పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా, వ్యవసాయ శాఖ ఏడిలు, మండల వ్యవసాయ శాఖాధికారులు, ప్రభృతులు పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాలను సందర్శించిన ఎంఈఓ



కుక్కునూర్,మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను స్థానిక ఎంఈఓ కృష్ణ ప్రసాద్ పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు యఫ్ ఏ టు పరీక్షలు చాలా పకడ్బందీగా నిర్వహించాలని ఈ పరీక్షలు ద్వారానే విద్యార్థులు ఇప్పటివరకు నేర్చుకున్న విషయాలు ప్రతిభను తెలుసుకోవడం జరుగుతుందని ఈ సంవత్సరం పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం 100శాతం రావాలని అలాగే మధ్యాహ్న భోజనం ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వారు ఇచ్చిన మెనూ ప్రకారంగా మాత్రమే భోజనం తయారు చేయాలని,విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలనివారన్నారు. అనంతరం పాఠశాలలోని రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## 16న కర్నూల్‌లో జరిగే ప్రధాని సూపర్ జీఎస్టీ సభకు 400 మంది

**– ప.గో.జిల్లా నుండి ప్రముఖులు, ట్రేడర్స్, టాక్స్ పేయర్స్ హాజరుకు ఏర్పాట్లు**



**భీమవరం,మేజర్‌న్యూస్ :**ఈనెల 16వ తేదీన కర్నూల్‌లో నిర్వహించనున్న సూపర్ జీఎస్టీ..సూపర్ సేవింగ్స్ విజయోత్సవ సభకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హాజరుకానున్నందున పశ్చిమగోదావరి జిల్లా నుండి వీఐపీలు, వ్యాపారవేత్తలు, ఎంఎస్ఎంఇలు, టాక్స్ పెయర్స్ 400 మంది హాజరవుతున్నట్లు జాయింట్‌కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు.కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నుండి మంగళవారం ఆర్డీవోలు, కమర్షియల్ ట్యాక్స్ అధికారులు, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో సంబంధిత ఏర్పాట్లపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విజయోత్సవ సభకు హాజరయ్యే ప్రముఖులకు సత్వరమే ఆహ్వానపత్రాలుఅందించాలన్నారు. ప్రధానమంత్రి సభకు హాజరయ్యే వారందరికీ పాసులు అందించాలన్నారు. భీమవరం నుండి 2 బస్సులు,పాలకొల్లు నుండి 1 బస్సు,తాడేపల్లిగూడెం నుండి 1 బస్సు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వారికి త్రాగునీరు,అల్పాహారం, భోజనం సదుపాయం కల్పించాలని అధికారులు ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కమర్షియల్ టాక్స్ కార్యాలయానికి చెందిన సీనియర్ అధికారులు కంట్రోల్ రూమ్‌లోఉండి జిల్లా నుండి బస్సులు బయలుదేరిన సమయము నుండి కార్యక్రమం పూర్తయిన తదుపరి జిల్లాకు చేరుకునే వరకు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ప్రధానమంత్రి కర్నూలు సభ హాజరయ్యే వారికి ఎక్కడ ఎటువంటి లోటుపాట్లు లేకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్‌లో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి,ఆర్డీవోలు, కమర్షియల్ టాక్స్ అధికారులు, ఎంపీడీవోలు, తదితర శాఖ అధికారులు పాల్గొన్నారు.

## వైద్యుల ఓపి సేవలు బహిష్కరణకు మద్దతుగా ఉద్యోగుల సంఘీభావం



**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** ప్రభుత్వ వైద్య అధికారులు ఓపి సేవలు బహిష్కరణకు మద్దతుగా స్థానిక వైద్య ఉద్యోగులు సంఘీభావం తెలుపుతూ పెనుమంట్ర పిహెచ్సి వద్ద ధర్నా నిర్వహించారు. మంగళవారం మధ్యాహ్నం పెనుమంట్ర పిహెచ్సిలో గత సంవత్సరం ఉన్నతాధికారులు ఇచ్చిన హామీ ఒక్కటి కూడా నేటికీ అమలుకు నోచుకోలేదని ఈ నేపథ్యంలో చేపట్టిన నిరసనలో భాగంగా నేటి నుండి అవుట్ పేషెంట్ సేవలను నిలిపివేస్తున్నట్లు వైద్యులు తెలిపారు. టైం బాండ్ ప్రమోషన్ అమలు చేయాలని, ఇన్ సర్వీస్ పిజీ కోటా ను పునరుద్ధరించాలని నోషనల్ ఇంక్రిమెంట్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.గిరిజన ప్రాంతాల్లో సేవలందించిన వైద్యులకు 50శాతం మూల వేతనంను, గిరిజన బత్యలను మంజూరు చేయాలని కోరారు. చంద్రన్న సంచార చికిత్స కార్యక్రమానికి 5వేలు బత్యం మంజూరు చేయాలి అని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంపి హెచ్‌సి కే.రమణ,ఎస్.మల్లేశ్వరరావు, ఆర్ వి ఎస్ ఎన్ మూర్తి, కుమారి, కే భాగ్య కుమారి,సిహెచ్ మంగ తాయారి, ముఖేష్, రేవంత్, సురేష్ బాబు, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి వారి ఆలయంలో 12వ రోజు భిక్ష



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** మండలంలోని గుర్వాయిగూడెంలో వేంచేసియున్న శ్రీ హరిహర సుత అయ్యప్ప స్వామి వారి దేవస్థానంలో మంగళవారం 12వ రోజు భిక్ష ను అయ్యప్ప చారిటబుల్ ట్రస్ట్ వారు జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ ప్రెసిడెంట్ చిన్ని వాసు స్వామి, కోశాధికారి కూన పార్వతి,గుంట్ల వెంకటేశ్వరరావు,నెక్కలపూడి సూర్యచంద్రరావు, కొల్లెపర కృష్ణా రావు,ఆలయ మేనేజర్ గణేష్ రెడ్డి పాల్గొన్నారు. భక్తులకు అన్ని సదుపాయాలు కలుగజేశారు.

## సులభ కాంప్లెక్స్‌ను వినియోగంలోకి తీసుకురావాలి



జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ : మండలంలోని శ్రీనివాసపురం రోడ్డులో ప్రభుత్వ ఆసుపత్రి సమీప ంలోని సులభ కాంప్లెక్స్ ను నిరుపయోగంగా ఉందని తక్షణమే మరమత్తులు చేయించి ప్రజల వినియోగానికి అందుబాటులోకి తేవాల్సిందిగా జర్నలిస్ట్ అమన్ రాజు మున్సిపల్ కమిషనర్ కు మంగళవారం లేఖ ద్వారా కోరారు. ఈ సులభ కాంప్లెక్స్ గత కొంతకాలంగా పూర్తిగా నిరుపయోగ స్థితిలో ఉందని, దీనివలన ఆసుపత్రికి వచ్చే రోగులు,వారి బంధువులు,రోజు ఆ ప్రాంతంలో తిరిగే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంప్లెక్స్ లోని మరుగుదొడ్లు పాడై ఉండటం,నీటి సరఫరా నిలిచిపోవడం,పరిశుభ్రత లేకపోవడం వలన దుర్వాసన వ్యాపించి పరిసర ప్రాంత ప్రజలకు అసౌకర్యం కలుగుతుందని వివరించారు. అంతేకాకుండా ఆ స్థలం చెత్తతో నిండిపోవడం వలన మలిన వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. ప్రజా ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా ఈ సులభ కాంప్లెక్స్ పునరుద్ధరించి సక్రమంగా నిర్వహించే లాగా చర్యలు తక్షణం తీసుకోవాల్సిందిగా మునిసిపల్ అధికారులకు విజ్ఞప్తి చేశారు.ప్రజల శ్రేయస్సును దృష్ట్యా తక్షణమే స్పందించాలని ఆయన కోరారు.

# బాణా సంచా దుకాణాలు తనిఖీ చేసిన పోలీసుల





**టి.నర్సాపురం,మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని పోలవరం డీఎస్పీ ఎం.వెంకటేశ్వరరావు ఆదేశాలపై టి.నరసాపురంప్రాంతంలో మంగళవారం బాణా సంచా దుకాణాలపై విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీ బృందంలో జీలుగుమిల్లి ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావు,టి. నరసాపురం ఎస్ఐ జయ బాబు,ఎంఆర్‌ఓ సాయిబాబు, పంచాయతీ కార్యదర్శి, అగ్నిమాపక శాఖ అధికారులు పాల్గొన్నారు.లైసెన్స్ దుకాణాలను సంయుక్తంగా తనిఖీ చేసి, అగ్నిప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై యజమానులకు అవగాహన కల్పించారు.

– అధికారుల సూచనలు – లైసెన్స్ ఉన్న దుకాణాలకే అమ్మకాలకు అనుమతి ఉంటుందని,బాణా సంచా దుకాణాలు నివాస గృహాలు, పాఠశాలలు (స్కూల్స్),పెట్రోల్ బంకుల నుండి కనీసం 50 మీటర్ల దూరంలో తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. బాణా సంచా దుకాణాల నిర్మాణం అగ్ని నిరోధక పదార్థాలతో (టిన్/ఆస్బెస్టాస్ షీట్లు) మాత్రమే చేయాలని,ప్రతి బాణా సంచా దుకాణంలో నీరు, ఇసుక బిందెలు, ఫైర్ ఎక్స్టింగ్విషర్ తప్పనిసరిగా ఉంచాలన్నారు. దుకాణాల వద్ద ధూమపానం, దీపాలు వెలిగించడం ,మొబైల్ వాడకం పూర్తిగా నిషేధం, దుకాణంలో ఉపయోగించే విద్యుత్ వైరింగ్ సురక్షితంగా ప్రమాద రహితంగా ఉండాలని సూచించారు.

వినియోగదారులకు బాణా సంచా వాడేటప్పుడు తీసుకోవాల్సిన భద్రతా సూచనలు తప్పనిసరిగా తెలియ జేయాలన్నారు. అత్యవసర నంబర్లు (ఫైర్, పోలీస్, రెవెన్యూ) స్పష్టంగా కనిపించే విధంగా ప్రదర్శించాలని తెలిపారు. అగ్ని మాపక శాఖ అధికారులు అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి వాటర్ ట్యాంకర్లు, సిబ్బంది సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఎవ్వరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

# కళాశాల విద్యార్థులకు బస్సు సర్వీసులు పెంచాలి



**పెదవేగి,మేజర్ న్యూస్ :** పెదవేగి మండలంలోని పలు గ్రామాలలో కాలేజీకి వెళ్లే విద్యార్థులు సమయానికి బస్సులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ రంగాపురం నుండి ఏలూరుకు వెళ్లడానికి ఉదయం ఒక్క బస్సు మాత్రమే ఉందని,ఆ బస్సు కూడా రామసింగవరం వచ్చేసరికి పూర్తిగా నిండిపోవ డంతో కూచింపూడి, పెదవేగి గ్రామాల నుండి ఏలూరు కళాశాలలకు వెళ్లే విద్యార్థులు సమయానికి బస్సు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఆర్టీసీ ఉన్నతాధికారులతో పాటు, విజయవాడ ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడుకు వినతి పత్రాలను అందజేసి మా సమస్యను పరిష్కరించాలని చాలాసార్లు కోరడం జరిగిందని, అయినప్పటికీ బస్సు సర్వీసులను పెంచకపోవడంతో కూచింపూడి, పెదవేగి గ్రామాలతో పాటు లక్ష్మీపురం గ్రామ విద్యార్థులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. ఇకనైనా ఆర్టీసీ అధికారులు స్పందించి ఉదయం, సాయంత్రం కూడా బస్సు సర్వీసులను పెంచాలని కోరుతున్నారు.

# క్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానం కార్తీక శోభతో వెల్లి విరియాలి





- **భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు**
- **పరిశుభ్రతలో మేటిగా నిలపాలి**
- **ప్లాస్టిక్ నిషేధాన్ని కచ్చితంగా పాటించాలి**
- **పూజ సామాగ్రికి మేదర బుట్టలను వినియోగించాలి**

**పాలకొల్లు, మేజర్‌న్యూస్ :** ఈ నెల 22న ప్రారంభం కానున్న కార్తీకమాస సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాలకొల్లు శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం అధికారులు, ధర్మకర్తల మండలి చైర్మన్,సభ్యులతో సమావేశాన్ని నిర్వహించి ఏర్పాట్లపై సమీక్షించారు.ఈసందర్భంగా జిల్లాకలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడు తూ పంచారామాలలో ప్రసిద్ధిగాంచిన క్షీరా రామలింగేశ్వరస్వామి ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా భక్తులకు ఏవిధమైన లోటుపాట్లకు తావులేని విధంగా ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎక్కడ అపరిశుభ్రత అనే మాట లేకుండా పరిశుభ్రమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయడంతో పాటు,స్వచ్ఛమైన తాగునీరుని అందించాలన్నారు. భక్తుల సౌకర్యార్థం చలువ పందిర్లు, షామియానాలు ఏర్పాటుతోపాటు, ఆలయమునకు, రాజగోపురమునకు ప్రత్యేక విద్యుత్ అలంకరణ,పువ్వుల అలంకరణలు ప్రత్యేక శ్రద్ధతో చేయాలని సూచించారు. విఐపిలకు ప్రత్యేక దర్శనం కొరకు ఒక సమయాన్ని కేటాయించి భక్తులకు ఇబ్బంది కలగనీ విధంగా ఆ సమయంలో మాత్రమే దర్శనాన్ని కల్పించేలా చూడాలన్నారు. కార్తీక మాసమంతా తెల్లవారుజాము 3గంటల నుండి రాత్రి 10గంటల వరకు దేవాలయం తెరిచి ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. క్యూలైన్లను పక్కాగా ఏర్పాటు చేయడంతో పాటు, చిన్నపిల్లలకు పాలును , ఏర్పాటు చేయాలన్నారు.తొలుత జిల్లా కలెక్టర్ కు ఆలయ ఈవో, ధర్మకర్తల మండలి చైర్మన్ స్వాగతం పలకగా, వేదపం డితులు పూర్ణకుంభంతో, మంగళ వాయిద్యాల మధ్య అంతరాలయానికి తోడుకుని వెళ్లారు.ప్రధాన అర్చకులు కిష్టప్ప, అనిల్ జిల్లా కలెక్టర్ పేరిట ప్రత్యేక పూజలను నిర్వహించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు.అనంతరం ఆశీర్వాచన మండపం నందు వేద పండితులు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు పలికి తీర్థ ప్రసాదాలను అందజేయగా, ఆలయ ఈవో ముచ్చర్ల శ్రీనివాసరావు స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ సమావేశంలో నరసాపురం ఆర్డీవో దాసిరాజు, జిల్లా దేవాదాయశాఖ అధికారి వి.హరి సూర్య ప్రకాష్, దేవస్థానం ఈవో ముచ్చర్ల శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలి చైర్మన్ మీసాల రామచంద్రరావు, మున్సిపల్ కమిషనర్ విజయ సారథి, దేవాలయాల తనిఖీ అధికారి వి.వెంకటేశ్వరరావు, తహసీల్దార్ వై.దుర్గా కిషోర్, ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రణీత్‌కి న్యాయం చేయాలి

## : గిరిజన,దళిత సంఘాల మద్దతు



**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్:** స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరహార దీక్ష చేస్తున్న ప్రణీత్‌కి న్యాయం చేయాలని గిరిజన దళిత సంఘాలు మంగళవారం మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు కారం రాఘవ కెవిపిఎస్ ఏలూరు జిల్లా కెవిపిఎస్ కార్యదర్శి ఏ ఫ్రాన్సిస్ పిడిఎస్‌యు జిల్లా సహాయ పిఓ ఎల్ సహాయ కార్యదర్శి కార్యదర్శి తగరం బాబురావు మాట్లాడుతూ దాదాపు ఎనిమిది రోజులుగా తాసిల్దార్ కార్యాలయం వద్ద కుటుంబ సభ్యులతో నిరాహార దీక్ష చేస్తున్న ప్రణీత్‌కి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రణీత్ ఎస్టిగా కోర్టు ఆర్డర్ క్లియర్‌గ ఇచ్చిం దని తెలిపారు. కోర్ట్ ఆర్డర్‌ను అమలు చేసి ప్రణీత్‌కి ఎస్టీ సర్టిఫి కెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా కమిటీ సభ్యులు బన్నె వినోద్, ప్రణీత్ అమ్మమ్మ తాతయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాలకొల్లులో సామాజిక తనిఖీ



**పాలకొల్లు ,మేజర్ న్యూస్:** పాలకొల్లు మండలం 18విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక మండల పరిషత్ కార్యాలయం నందు ప్రాసెండింగ్ అధికారిడాక్టర్ సిహెచ్ అప్పారావు అధ్యక్షతన జరిగింది. మండలం నందు 27గ్రామ పంచాయతీలలో యస్‌ఆర్‌పి టి వెంకటేశ్వర రావు బృందం గ్రామాల వారిగా తనిఖీ చేసి గుర్తించిన అంశములు, ఈ ప్రజావేదిక నందు చర్చించి తుది నిర్ణయం తీసుకోవడం జరిగినది.ఈకార్యక్రమంలో ఎంపీడీవో ఎన్ ఉమామహేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# డాగ్ స్క్వాడ్‌తో భద్రతా తనిఖీలు





**కైకలూరు,మేజర్‌న్యూస్,** జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ యొక్క ఆదేశాలపై ఏ.ఆర్ డీఎస్పీ చంద్రశేఖర్ ఏఆర్ ఆర్ఐ పవన్ కుమార్ ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా డాగ్ స్క్వాడ్ సిబ్బంది మరియు కైకలూరు టౌన్ ఎస్సై ఆర్.శ్రీనివాస్ తన సిబ్బందితో విస్తృత భద్రతా తనిఖీలు కైకలూరు టౌన్ పరిధిలో చేపట్టారు.ఈ తనిఖీల్లో భాగంగా బస్ స్టాండ్, రైల్వే స్టేషన్,పరిసర దేవాలయాలు, లాడ్జిలు,సినిమా థియేటర్ ప్రాంతంలో నిర్వహించారు. బాగా రద్దీ ప్రాంతాల్లో ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లేదా కార్య కలాపాలు ఉన్నాయో లేదో జాగ్రత్తగా పరిశీలించారు. ఈ చర్యల ద్వారా ప్రజల భద్రతను బలోపేతం చేయడం, నేరాలను ముంద స్తుగానే అరికట్టే లక్ష్యంగా జాగ్రత్తలు తీసుకున్నారు. ప్రజలు ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లేదా వ్యక్తులు గమనించిన వెంటనే డయల్ 112కు లేదా దగ్గరలో ఉన్న పోలీసు స్టేషన్‌లలో సమాచారం ఇవ్వాలని పోలీస్ అధికారులు విజ్ఞప్తి చేశారు. అనంతరం మసీదు సెంటర్ ఏరియా బస్టాండ్ సెంటర్లో ఆటోలు వలన ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తున్న డ్రైవర్ల యూని యన్ నెంబర్స్‌లను డ్రైవర్స్‌లను స్టేషన్‌కి పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చిన ఎస్ఐ శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.